

# ప్రత్యక్ష ప్రజాస్వామ్యం

## Prathiksha-Prajaswamyam

(మెరుగైన ప్రజాస్వామ్యం కోసం.. పౌరులు ప్రభుత్వ పాలనలో ప్రత్యక్షంగా పాల్గొను వ్యవస్థ)

-- అడబాల రాజగోపాలరావు



## తొలిపలుకు

ప్రస్తుత ప్రజాప్రాతినిధ్య పరోక్ష ప్రజాస్వామ్యం 'నేలవిడిచి సాము'గ వ్యవస్థీకృతమైనది.సమసమాజ ప్రజాస్వామ్య వ
్యవస్థ వ్యతిరేక దిశలో పయనిస్తూ అసమానత, అశాంతి,అలజడి వంటి సమస్యల సుడిగుండంలో పడి సంక్షోభదిశ
గా దిగజారుతున్నది.వికేంద్రీకరణ ఆశయాలన్నీ ధనవనరుల, అధికార కేంద్రీకరణవైపు దూసుకు పోవుచున్నవి.

కుహనా లౌకిక వాదం,అసత్య, అధర్మ, అన్యాయ, అనైతికమై కుల,మత, వర్గ,ప్రాంత భాషాభేదాల సంకు
ల సమరంలో కునారిల్లుచున్నవి.సామాజిక బాధ్యతారాహిత్య దురహంకారం,దౌర్జన్యం,దోపిడి, హింస రాజ్యమేలు
తున్నాయి.'కర్రవున్నవాడిదే బర్రె' సామెతగా సామాజిక న్యాయం బజారునపడి క్రయ విక్రయ వస్తువైనది.పౌర సమా
జ సార్వభౌమాధికారం 'కూరలో కరివేపాకై' నాయకుల అధికారుల చట్టవ్యతిరేకుల కబంధ హస్తాలలో పడి నలిగి
పోతోంది.సేవాధృక్పథము కొరవడిన రాజకీయం, రాజకీయ వ్యాపార ధర్మంగా మారిపోయింది.రాజ్యాంగం,చట్టాలు
నాయకులకు చుట్టాలై అక్రమార్జనుల అవినీతికి దోహదపడుతున్నాయి.ప్రజాస్వా మ్య ప్రయోజనం మంటగలిసింది.
ప్రస్తుత ప్రజాస్వామ్యం పెడదారిపట్టింది.ప్రజాస్వామ్య లక్ష్యాలు, ఆశయాలుబూతద్దం పెట్టి వెదికినా కానరాని స్థితి.
ఇది నేటి మన దేశ పరిస్థితి. నాయకులు, పార్టీలు ప్రస్తుత వ్యవస్థను ప్రజాస్వామ్యమని నమ్మబలుకుతున్నారు.కాని
ప్రజలు వీరిని నమ్మి మోసపోతున్నారనేది నిజం కానేకాదు. గత్యంతరంలేక, ప్రత్యామ్నాయం కానరాక సూత్రధారుల
ం-పాత్రధారులు ముందుకురాక కాలం కలసిరాక ప్రజాస్వామ్య బానిసత్వాన్ని,హింసను బ్రహ్మారాతగ భావించి మూగ
వేదనఅనుభవిస్తున్నారు. ప్రజల అంతరాత్మలు రాజనీతి పరిణామక్రమ 'మార్పు'నకై వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నా
యి. ఇది చారిత్రిక సత్యం. 'రాజు-ప్రభుత్వం'లేని సత్యకాలం 'వేదకాలం'; పౌరాణిక పురుషులనియంత్రణకు, అటు
తరువాత రాచరిక పాలనకు,పిదప నియంతల పాలనకు, తదుపరి వలసపాలనకు, అనంతరం ప్రజాప్రాతినిధ్య ప
రోక్ష ప్రజాస్వామ్య పాలనకు రాజనీతి పరిణామక్రమ మార్పు చెందియుండుట చారిత్రిక సత్యం. కాలం బలీయమైన
ది,మార్పు అనివార్యమైనది. పైవరుసలో తరువాతి స్థానం అనివార్యమైన మార్పునుకలిగేదే ప్రత్యక్షప్రజాస్వామ్యం!

వేద వాఙ్మయ జ్ఞాన విజ్ఞాన సర్వస్వం.వేద వేదాంగములు, ఉపనిషత్తులలో భవిష్యత్తు రాజనీతి పరిణామక్రవ
ంపూర్వాపరాలు ఆనాడే పేర్కొని వున్నవి.మానవుడు సంయమన, స్వాధ్యాయన,స్వయందిద్దుబాటు, స్వయంపాలకుడై;ే
స్వచ్ఛ,సాధికార,సార్వభౌమ,వ్యక్తిత్వ వికాసకుడై ;సమానత్వ ధృక్పథ,శాంతి,భద్రత,ప్రగతిదాయక సౌభ్రాతత్వమైనదే
మానవ మహాప్రస్థానం.విశ్వజనీన,సార్వత్రికత సంతరించుకొనునని నాడే పేర్కొనబడినది. అదే 'ప్రత్యక్షప్రజాస్వామ్య
వ్యవస్థ'.

హిట్లర్,ముస్సోలీ వంటి నిరంకుశ పాలకుల నియంతృత్వానికి;వలస పాలకుల దాష్టీకానికి వ్యతిరిక్తంగా ప్రభావితులయిన గాంధీ,రూసో,హబ్స్,లాక్,అరిష్టాటిల్,లింకన్ వంటి మహోన్నత రాజనీతిజ్ఞులు తత్త్వ వేత్తలు; పౌరులను బానిసత్వ శృంఖలాలనుండి,అణచివేత, వెట్టిచాకిరీలనుండి విముక్తి కలిగించి,ఫలితంగా వ్యక్తిత్వ వికాసానికి,స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు,సమానత్వ భావనలకు దిశానిర్దేశకులయినారు. సమానత్వ ఒడంబడికపై,స్వీయదిద్దుబాటుతో, సంయమనస్వేచ్ఛ, సాధికార,సార్వభౌమాధికారిగ పౌరుని ప్రతిష్ఠించి స్వపరిపాలన, స్వధర్మాచరణ వైపు మళ్ళించే వ్యవస్థే సామ్యవాద ప్రజాస్వామ్య వ్యవస్థ.

ప్రపంచ రాజ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థను స్వాగతించి ఆవిష్కరించుకున్నవి.కాని తత్త్వవేత్తల సిద్ధాంతాలను వక్రీకరించి; అనైతిక, అవినీతి,దోపిడి,దౌర్జన్యం,హింస,సంక్షుభిత సమస్యల నిప్పుల కొలిమిగ మార్చివేసారు.

ప్రజాస్వామ్య బానిసత్వాన్ని మరల పునరావృతం చేసారు. ప్రస్తుత పరోక్ష ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగాసంస్కరించుకుని 'ప్రత్యక్ష ప్రజాస్వామ్య' వ్యవస్థను కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆవిష్కరించు కొనుట అనివార్యమైనది.ప్రత్యక్ష ప్రజాస్వామ్య పూర్వాపరాలు,లోతుపాతుల కార్యకారణసంబంధాల వివరణ , సూత్రీకరణల ప్రయత్నఫలితమే **" మహోన్నత రాజనీతి పరిణామక్రమవాద ప్రత్యక్ష ప్రజాస్వామ్య భావజాల పుస్తకము".**'తింటేనే గాని రుచీ,దిగితేనేగాని లోతు తెలియదు'-చదవండి!చదివించండి!! మానసిక సంసిద్ధులుకండి!! ఉద్యమించి ఫలితసాధకులై ధన్యత పొందండి.!!!

భవదీయుడు

స్థలం:-బోడపాటివారిపాలెం — అడబాల రాజగోపాలరావు

తేది:-9-3-2010 — (పుస్తక కర్త)



## పుస్తక కర్త గూర్చి

| | | |
|---|---|---|
| జననం | : | **01-07-1940** |
| పేరు | : | అడబాల రాజగోపాలరావు |
| తల్లి దండ్రులు | : | భావరాజు,పెరుమాళ్ళ స్వామి |
| సోదరులు | : | నలుగురు |
| సోదరి | : | ఒకరు |
| భార్య | : | సత్యవతి |
| సంతానం | : | కుమార్తెలు 3 కుమారులు2 |
| జన్మ స్థలం | : | తూర్పుగోదావరి జిల్లా -రాజోలు మండలం- కాట్రేనుపాడు గ్రామం. |
| ప్రస్థుత నివాసం | : | తూర్పుగోదావరి జిల్లా- పి.గన్నవరం మండలం- బోడపాటివారిపాలెం. |
| కుటుంబనేపథ్యం | : | వ్యవసాయం. ప్రభావము-తల్లి |
| విద్య | : | ఎస్.ఎస్.ఎల్.సి.; సాంకేతిక విద్య:-సెకండరీ గ్రేడు. |
| వృత్తి | : | ఉపాధ్యాయుడు. |
| ప్రవృత్తి | : | గ్రంధపఠనం. |

ఆకాంక్ష : ప్రత్యక్ష ప్రజాస్వామ్యాభిలాష.

ఆలోచనా సరళి : ఇతరులు చేసిన పని నచ్చనప్పుడు అట్టిపనిని ఇతరులకు చేయకుండుట(విదురనీతి)

జీవనాదర్శం : శ్రమైక జీవనం, సమాజం ఎడల కృతజ్ఞతాభావం.

మనస్సు : "మనసున్న మనిషికి సుఖములేదంతే" (ఆత్రేయ)

అసమానతలు, అవినీతి,దోపిడీ,దౌర్జన్యం,హింసాపూరిత పరోక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వపాలన పట్ల మానసిక సంఘర్షణకు లోనైన; నా మనోఫలకంపై అనేక ఆలోచనలు,ఊహలు తారాతోరణములై ఉవ్వెత్తున ఎగసిపడిన ఫలితంగా; అక్షరీకరణతో రూపుదిద్దుకొన్నదే ప్రత్యక్ష ప్రజాస్వామ్య భావజాల పుస్తకం.

అఖండ జలరాసుల సముద్రగర్భమునందు ఏర్పడిన ప్రచండ తుఫాను; సుడిగుండాల ఒరిపిడి, రాపిడి వలన బడబాగ్నులు పుట్టినట్లు; బుద్ధి సంఘర్షణాత్మకమై జ్ఞాన విజ్ఞాన ఆవిష్కరణలు సంభవించుట సహజమేకదా!

మహోన్నత మానవ జన్మకు అర్ధం,పరమార్ధం, కృతజ్ఞతాభావం,విధిగా గమ్యమై వుండాలి. ప్రత్యక్ష ప్రజాస్వామ్య రాజనీతిజ్ఞతా భావజాలం విశ్వమానవ మహా ప్రస్థానానికి స్ఫూర్తినిచ్చు మహద్భాగ్యము సమకూరితే నాజన్మ ధన్యమైనట్లే . సమాజం నుండి పొందిన వ్యక్తిత్వవికాసం,విజ్ఞత,వివేక విచక్షణ,సంస్కార ఋణ మును కృతజ్ఞతగా కొంత తీర్చుకొనుటయే నా పూర్వ జన్మ సుకృతంగా వినమ్రతతోభావిస్తున్నాను.

రాజనీతిపరిణామ క్రమ సిద్ధాంత రథసారధులయిన సామాజిక తత్త్వవేత్తల మహోన్నత భావజాలం, కాలానుగుణంగా మార్పునకు తగినట్లు సంస్కరించు ప్రయత్నమే ప్రత్యక్షప్రజాస్వామ్య వ్యవస్థ.చిన్న మర్రి విత్తనంలో మహావృక్షం మరెన్నో ప్రత్యుత్పత్తి విత్తన మహావృక్షాలు దాగివున్నట్లే; ఈ ప్రయత్నంలో ఎన్ని మహ త్పూర్వక మహాకార్యాలు దాగివున్నవో కాలమే నిర్ణయిస్తుంది.లోక హితార్ధులు, కారణజన్ములు,మహోన్నత రాజనీతిజ్ఞతావిలువలను 'అడవిగాచిన వెన్నల 'కానీయరనే ఆత్మ విశ్వాసంతో .......

భవదీయుడు

అడబాల రాజగోపాలరావు



# విషయసూచిక

పేజి నంబరు


1.సృష్టిలో మానవుడే మహనీయుడు -విలయకారకుడు. 1-3

2.పరోక్ష-ప్రత్యక్ష ప్రజాస్వామ్యాల పూర్వాపరాలు-సామాజిక రాజనీతి తత్వవేత్తల సిద్ధాంత సూత్రీకరణలు. 4-7

3.ప్రత్యక్ష ప్రజాస్వామ్యం-లక్ష్యాలు,ఆశయాలు. 8-18

4.ప్రత్యక్ష ప్రజాస్వామ్యం-సాధనాసంస్కరణలు. 19-35

5.ప్రత్యక్షప్రజాస్వామ్యం-సంస్థాగత నిర్మాణము.పాలనాంశములు. 36-52

6.ప్రత్యక్షప్రజాస్వామ్యం -సామాజిక,ఆర్థిక,న్యాయ-దండనాంశముల విశేషవివరణ. 53-60

7.సింహావలోకన మూల్యాకనం-ఉపసంహారము. 61-64

8.అనుబంధవిశేషములు. 65-77

# మనవి

ఈ పుస్తకం ఎందుకు చదవాలి?

సంయమన స్వేచ్ఛేచ్ఛ,మహత్పూరక స్వధర్మాచరణ,బాధ్యత తెలుసుకోవాలి కాబట్టి.

మానవులు విలక్షణ, వ్యక్తిత్వ వికాస,విజ్ఞాన జీవనులై పుట్టుక– చావులకు మధ్య జీవన వైవిధ్య చరిత్ర కలిగి ఉండును. పశుపక్ష్యాదులు స్వేచ్ఛకోసమై ఆరాటపడుతూ జీవన యాత్ర కొనసాగించుచూ తుదకు తుదిశ్వాస విడుచుచున్నవి. వానికి చావు పుట్టుకలు తృణప్రాయసదృశమై యుండును. ఇది ప్రాకృతిక శాసనం. ఇది సత్యము. క్రమంగా మానవ రాజనీతి పరిణామ క్రమంలో స్వేచ్ఛకు ప్రాధాన్యత పెరిగినది. ప్రాకృతిక శాసనబద్ధతకై ఆలోచన సాగించాడు.ప్రతిఘటించాడు.సామ్యవాద ప్రజాప్రాతినిధ్య పరోక్ష ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకున్నారు. కాని 'ప్రజాప్రతినిధి' కూడా తన స్వేచ్ఛ,కైసాధికారం, సార్వభౌమతకు అడ్డుగా వున్నాడని భావిస్తున్నాడు నేటి పౌరుడు తానే సంయమన,వ్యక్తిత్వ వికాసకుడై ;స్వేచ్ఛ, సాధికార,సార్వభౌముడై; స్వయం ప్రతిపత్తితో, స్వీయ పాలకుడై; స్వధర్మాచరణతో జీవనం సాగించాలనే ఆశయాన్ని ప్రకటిస్తున్నాడు.ఇదే కదా వేదస్ఫూర్తి, ఇదేకదా రాజనీతి పరిణామక్రమ సోపానం! తానేపాలితుడు,తానేపాలకుడు.ఆజ్ఞాపించేవాడు,శిరసావహించేవాడు తానే కావాలని అభిలషిస్తున్నాడు.సంయమనముతో కూడిన అద్వైత వ్యక్తిత్వాన్ని వాంఛిస్తున్నాడు.అతని అభిలాషలో సార్వజనీనత,సార్వత్రికత, సత్యం,ధర్మం,న్యాయం,నైతికత వుంది.సమానత్వ ధృక్పథ్ ముంది.సర్వమానవ వసుధైక కుటుంబ సౌభ్రాతృత్వానికి,వ రానవ మహాప్రస్థాన యాత్రా స్ఫూర్తికి మార్గదర్శకమైయున్నది.ఇట్టి 'మహోన్నత రాజనీతి పరిణామక్రమవాద'ప్రత్యక్ష ప్రజాస్వామ్యం' గూర్చి ప్రతిపౌరుడుచదివి; మహత్పూర్వక స్వధర్మాచరణను తెలుసుకోవాలి.బాధ్యత చేపట్టి "సర్వేజనాం సుఖినోభవంతు" అను ఆర్యోక్తిని సత్య వంతం చేయాలి.

ఈ పుస్తకం చదవాలంటే ముందుగా పాఠకులు తమ సంకుచిత అభిప్రాయాలను ధైర్యంతో త్యాగం చేసి, నిష్పక్షపాత మనస్కులై, అద్వైత భావనతో, నిష్కల్మష హృదయులై యుండాలి.వర్తమానంలో మనం నమ్మలేని నిజాలెన్నో దీనిలో వున్నాయి. భవిష్యత్తులో ఈనిజాలన్నింటినీ అంగీకరించక తప్పదన్న సత్యాన్ని చరిత్ర ఋజువు చేస్తూనే వుంది. 'ప్రత్యక్ష ప్రజాస్వామ్యం'లోని సూత్రీకరణలు, వ్యవస్థలు; హాస్యాస్పదంగాను,అసాధ్యం గాను,అసహజంగాను భావించి త్రోసివేయవద్దని;ఈ రాజనీతిజ్ఞతా విలువలు సమీప భవిష్యత్తులో కాకున్నా, భవిష్యత్తులో శిరోధార్యమై వర్ధిల్లి, లోకకళ్యాణ కారణమగుననుట అనివార్యము.ఇది నావిశ్వాసము.

భవదీయుడు

– అడబాల రాజగోపాలరావు





# సృష్టిలో మానవుడే మహనీయుడు-విలయ కారకుడు

చెట్టు ముందా? విత్తుముందా? అంటే ఇదొక శేష ప్రశ్నగానే మిగులుతుంది.కాని కారణం చెట్టయినా అయివుండాలి.లేదా విత్తైనా అయి వుండాలి.జగత్సృష్టికి కూడా కారణమొకటివుండి వుండాలికదా!వేదసారస్వతము ప్రకారం సృష్టికిముందు ‘ సత్ ’వుండేదని, అది విస్తరించి పంచభూతాత్మక సృష్టి జరిగినదని,మరల విలయానంతరం ‘సత్’నందు లయమగునని చెప్పబడినది.

అవధిలేని జగత్నిర్మాణం అండాండ పిండాండ బ్రహ్మాండమై భాసిల్లుచున్నది. బ్రహ్మాండజగత్తులో భూగోళం పరమాణుమాత్రమై అలరారుచున్నది.భూగోళం మాత్రమే ప్రాణికోటి ఆవాసానికి, యోగ్యతకు ఆలవాలమై యున్నది.గ్రహాంతర వాసులనుగూర్చి చెప్పే విషయాలన్నీ నేటికినీ ఊహాజనితాలే. ఎనుబది నాలుగు లక్షలజీవరాసులలో మానవుడు విలక్షణ వ్యక్తిత్వంతో జ్ఞానసంపన్నుడగుచున్నాడు. భౌగోళిక వనరులపైన,సకలజీవరాసులపైన తుదకు తనజాతిసమాజముపైన ఆధిక్యము,దోపిడి సాగించి అనైతిక దుర్బుద్ధితో విలయకారకుడవు చున్నాడు;సద్బుద్ధితో, నైతిక విలువలతో మహనీయుడూ కాగలుగుచున్నాడు.

పశుపక్ష్యాదులు,క్రిమికీటకాలు,ప్రాకృతికజీవనులై, పరిమితజ్ఞానులై భౌగోళిక వాతావరణానికి సమతుల్యావర్తనులై ధరిత్రీమాతకు శోభను సమకూర్చుచున్నవి.విలక్షణ మానవుడు బుద్ధికుశలతతో పశుత్వంవీడి మానుషత్వ పథగామియై,కృత్రిమజీవనుడై, జ్ఞానసముపార్జన విస్ఫోటనంతో ముందుకు, మునుముందుకు సాగిపోతు న్నాడు.చతుష్పాద మానవమృగం నేలచూపులతో, ఆహారాన్వేషణ సాగిస్తూ శత్రుభయంతో; వసతి,భద్రత,పున రుత్పత్తితో; ప్రకృతిమాత ఒడిలో జీవనయాత్ర సాగించేవాడు.క్రమంగా ద్విపాద పశువై నిటారు నడకతో, నిశితచూపులతో, పరిసరాల పరిశీలనపై పట్టుసాధిస్తూ, అన్వేషణ సాగించాడు.మానసిక పరిపక్వత,బుద్ధికుశలతతో జీవితాధారమైన నీరు, ఆహారం,వస్త్రము,నివాసం,మొదలగు కృత్రిమ వస్తుజాలానికి అనవరతము కృషిచేస్తూనే వున్నాడు.పరిశీలన, ఆలోచన,వివేచన,ధారణ,ఊహ,కల్పన,ధృవీకరణలతో విజ్ఞానవీధులలో విహరిస్తూ;ఎంతో శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించాడు.

మానవ మేథస్సు ఎంతటి ప్రతిభావంతమో, మరియు ఎంతటి నైతికమహనీయమైనదో;అంతటి అనైతికరాక్షసత్వాన్నికూడా సంతరించుకున్నది.కనుక భూమిపై మానవ మహా ప్రస్థానయాత్రకు,సామాజిక జీవనానికినియంత్రణా పరిధిలు ఏర్పడినవి.మతము,ఆచారవ్యవహారాలు,ప్రభుత్వపాలన,దండన,సామాజీకరణ చెందినవి.మనిషి పశుత్వం వీడి, మానవత్వం సంతరించుకున్న తొలినాళ్ళలో కుటుంబవ్యవస్థ రూపుదిద్దుకున్నది. పితృ స్వామ్యం లేదా మాతృస్వామ్యంలో కుటుంబపెద్దపరంగా పోషణ, సంరక్షణ,నియంత్రణ సాగేది. ఆహారాన్వేషణ కొరకు సురక్షిత ప్రాంతాలకు త్రిప్పట జీవనం సాగేది.అటుతరువాత మరింత సురక్షితజీవనం,పరస్పర సహకారంతో కొన్ని కుటుంబాలు కలసి గుంపులుగా సామాజిక జీవనం సాగించారు.వారిలో బలవంతుడు, సాహస వంతుడు, గుంపుకు నియంత్రణ, సంరక్షణా బాధ్యతలు వహించేవాడు.వీరునూ త్రిప్పటజీవులై సంచరించేవారు.

జ్ఞానపరిధి పెరిగి, త్రిపుట జీవనానికి స్వస్తి పలికి, జీవితాధార నీటిపట్టులైన నదులు,యేరులు,చెరువుల చెంత స్థిరనివాసులై పశుపాలన, వ్యవసాయం చేసేవారు.కులపెద్ద లేక తెగపెద్ద సంరక్షణలో సాంఘిక,ఆర్థిక, సామాజిక,సాంస్కృతిక ,ఆచారవ్యవహారాల కార్యకలాపాలు సాగేవి. సమాజంలోని బుద్ధిజీవులు ప్రశాంత జీవనమనస్కులై, నిస్వార్థత్యాగధనులై ,సామాజిక బాధ్యతావధానులై,తపోనిష్ఠాగరిష్ఠులై,ఏకాగ్రచిత్తులై ప్రకృతిని శోధించారు.త్రికాల సత్యాలను ఆవిష్కరించారు.వేద సాహిత్యమూలాలను పండించి ప్రతిష్టించారు.సృష్టి రహస్యాలను,మొదలకుని ప్రకృతికి–ప్రాణికోటికి గల సంబంధమును, మానవుల జనన–మరణ,పునర్జన్మరహస్యాలను శోధించారు.మానవ సమాజం వైచిత్రి,నైతిక,ఆధ్యాత్మిక,ఆత్మజ్ఞాన,బ్రహ్మవిద్య,యజ్ఞయాగాది కర్మకాండ, విద్య,జ్ఞాన వైజ్ఞానిక ఆవిష్కరణలు ఒకటేమిటి సమస్త జగద్విజ్ఞాన సర్వస్వాన్ని చతుర్వేదాలలో నిక్షిప్తంచేసారు.

తర్వాత కాలంలో మేధావులు వేదాలకు భాష్యాలు,కారికలు,తాత్పర్యాలు వంటి సోదాహరణలతో మరింత వైజ్ఞానిక ఆధ్యాత్మిక,ధృక్పథం జోడించి ఉపనిషత్తులు,బ్రాహ్మణాలు,యజుస్సులు, శృతి–స్మృతులు,వ్యాకరణము చందస్సు, నిరుక్తము,జ్యోతిష్యము వంటి ఉపాంగాలతో వేద సారస్వతాన్ని పరిపుష్టంచేసి లోకానికందించారు. నాడు ఎట్టివిద్యాలయాలు,డిగ్రీలు లేవు.నేడు పుంఖాను పుంఖాలుగా కళాశాలలు,విశ్వవిద్యాలయాలు వున్నవి. నేడు నాగరికత, వైజ్ఞానిక రంగాలలో ఎంతో పురోగతిసాధించామని;శాస్త్రసాంకేతిక రంగాలలో అద్వితీయమైనఆవిష్కరణలు నెలకొల్పామని చెప్పుకుంటున్నాము.కాని వీటి బీజాలు,మూలాలు వేద వాఙ్మయములోనివే అనుటఅతిశయోక్తికానేరదు.నేటికిని శాస్త్రీయతను ఋజువు పరచజాలని మహత్తర విషయములు అనేకం వేదాలలోవున్నవనుట యదార్థం.

వేదకాలం మహత్తర వైజ్ఞానిక స్వర్ణయుగము.మానవుని మానసిక ,భౌద్ధిక,ఆధ్యాత్మిక,బ్రహ్మజ్ఞానాన్ని కడపటి తీరాలకు తీసుకుపోయిన సత్యయుగము.త్రికాల సత్యజ్ఞానము ఆవిష్కరించి మానవ మహనీయతను ఉద్దీపింపచేసినది కృతయుగం.కృతయుగం సత్య,ధర్మ,న్యాయ,నైతికాలు నాలుగు పాదాలుగా వర్ధిల్లిన కాలంఇది.బౌద్ధిక,ఆధ్యాతిక, బ్రహ్మజ్ఞానములు అతిశయించిన వేద వాఙ్మయ ప్రతిష్టిత కాలం; కృతయుగం రాజు, రాజ్యం,పాలనాలేని స్వయం దిద్దుబాటు,స్వయంకృషి ,స్వయంపోషక నేరరహితకాలం; ఆర్యఋషులకాలం.

త్రేతాయుగంలో ధర్మము మూడుపాదాలు కలిగి వేదవాఙ్మయము మరింత ప్రభావితమైనది.రామాయణము,అష్టాదశపురాణములు సంస్కృత భాషా శోభతో విలసిల్లినది.పురాణపురుషులు మానవాళికి స్ఫూర్తినిచ్చే మార్గదర్శకులై నేటికినీ ఆదర్శమృతజీవులై తరిస్తున్నారు.ఈ కాలంలోనే చెడ్డవారిని రాక్షసులుగా పరిగణించారు

ద్వాపరయుగంలో ధర్మం రెండుపాదాలలో నడిచింది.అధర్మం తక్కిన రెంటికీ పరిమితమైనది.వేద వ్యాస కలంనుండి జాలువారిన పంచమవేదమనదగు మహాభారత సంస్కృతీ సంప్రదాయాల కాలం ద్వాపరయుగం.శ్రీకృష్ణుడు ధర్మసంస్థాపనార్థం కురుక్షేత్రయుద్ధంలో తనగీతోపదేశంతో అధర్మాన్ని నిర్జించి ధర్మాన్ని ప్రవచించినకాలం ఈ ద్వాపరయుగం. నేటి కలియుగం ధర్మం ఒకపాలు,అధర్మం మూడుపాళ్ళతో కునారిల్లుచున్నది. కలియుగ ప్రథమార్థం భుజబల రాచరిక కాలం. ప్రజలు బానిసలై బ్రతికిన కాలం.ద్వితీయార్థంలో సంఘటిత శక్తితో ప్రజాస్వామ్యం బలపడిన కాలమిది. ప్రజలలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు మితిలేకుండా పోయింది.

సమాజంలో మంచికన్నా చెడు ఎక్కువగా ఆకర్షితమవుతోంది.మానవతా విలువలు దిగజారాయి.రాక్షస కృత్యాలతో రాజ్యం రక్తసిక్తమవుతోంది.రాచరికాలు చోటుచేసుకుంటున్నాయి.దురాక్రమణలు, యుద్ధాలు మితి మీరి పోతున్నాయి. రాజ్యం వీరభోజ్యంగా భావించి చరిత్రను తిరగరాస్తున్నారు.విదేశీదండయాత్రలు, దురాక్ర మణలతో ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడినట్టు అయ్యింది.ఇక వలస పాలకుల కబంధహస్తాలలోచిక్కి శల్య మైనది భరతజాతి.“ మానవుని మహనీయత సత్య,ధర్మ,న్యాయ,నైతిక వర్తనం పైననూ నిస్వార్ధ త్యాగశీలత,పరోపకారం సామాజిక బాధ్యత పైననూ,బౌద్ధిక,ఆధ్యాత్మిక, బ్రహ్మజ్ఞానంతో పరివృతమై యుండును

గత కాలంలో మహనీయుల తపోబలం, మహావీరుల భుజబలం సంఘటితమై లోకకళ్యాణం సమకూరి నది. కాని కలియుగంలోప్రజల సంఘటితశక్తి మహత్తరమై ప్రపంచరాజ్యాలలో స్వామ్యవాద ప్రజాస్వామ్యాలు నెలకొన్నాయి.మకుటం లేని మహారాజులై మాన్యనాయకులు చరిత్రపుటలలో స్థానం పొందారు.కాలక్రమంలో బలపడిన వైజ్ఞానిక, సాంకేతిక రంగాలు చేసిన మేలుకన్నా కీడుకే ఎక్కువగా దోహదపడుతున్నాయి.దేశాల మధ్య ,సమాజాలమధ్య, వ్యక్తులమధ్య, ఆర్ధికఅసమానతలు పెరుగుచున్నవి.వాతావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి.మానవులనే కాదు సకల ప్రాణికోటిని విలయం దిశగా తీసుకుపోతున్నాయి.

భూమి పై పెరిగిపోతున్న జనసాంద్రత,తరిగిపోతున్న వనరులు జనజీవన ప్రమాణాలను నిర్వీర్యం చేస్తున్నాయి. వ్యక్తుల మధ్య వ్యత్యాసాలు పెరిగి; నైతిక విలువలు లుప్తమై అసాంఘిక కార్యక్రమాలు మితిమీరి పోతున్నాయి. పర్యవసానంగా మానవ మస్తిష్కం స్వార్ధం,దౌర్జన్యం,దోపిడి ,మోసం,నమ్మకద్రోహం,దగా,హింస,ప్రలో భాలకు గురగుచున్నది.నిరక్షరాస్యులకన్నా విద్యావంతులమని,సంస్కారమంతులమని చెప్పుకొనుచూ చలామణీ అయ్యేవారే;విజ్ఞత, వివేకం,విచక్షణ,కోల్పోయి వనరులన్నింటినీ తమ గుప్పెటను పెట్టుకొనుచూ కోట్లకు పడగలెత్తుచున్నారు.

ధనబలంతో రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునుచున్నారు.అధికార బలంతో సమాజాన్ని శాసిస్తూ, హింసిస్తూ దోచుకొనుచున్నారు. సమాజానికి ఇంతకుమించిన దురదృష్టం ఇంకేముంటుంది?.

అందుకు 'ప్రజాప్రాతినిధ్య పరోక్ష ప్రజాస్వామ్యం ' నాయకులకు, అధికారులకు,వారితో అవినీతి భాగస్వామ్యం కలిగిన సంఘవ్యతిరేక శక్తులకు, వ్యవస్థ ఆయాచిత వరంగా మారింది.“ప్రజలేప్రభువులు” ప్రజాస్వామ్యంలో సామాజిక బాధ్యతకు, న్యాయానికి లోబడి స్వేచ్ఛ, సాధికార,సార్వభౌమత,పారదర్శకత,జవాబుదారీ హక్కు గల అసలైన ప్రభువు పౌరుడే.కాని పరోక్ష ప్రజాస్వామ్యమైన ప్రస్తుత వ్యవస్థలో పౌరప్రయోజనం,సమాజ ప్రయోజనం,పౌరులపాలన ద్వితీయ స్థానానికి నెట్టబడింది.నాయకుల,ఉద్యోగుల వారి అవినీతి భాగ స్వాముల,బంధు,మిత్ర, ఆశ్రితుల ప్రయోజనం మిన్నుముట్టినది.ఇది నేటి దుర్మార్గ పరిస్థితి.ప్రజాప్రాతినిధ్య పరోక్ష ప్రజా స్వామ్యం లోపభూయిష్టమైనది. అవినీతికి, అనైతికతకు అవకాశము ఇచ్చుచున్నదే తప్ప పౌర సార్వ భౌమత,స్వయం పోషక,స్వపరిపాలన సమకూర్చునిదై యున్నది.పౌర వ్యక్తిత్వ వికాసాలకు సహకరించక రాజ్యంలో శాంతికి, భద్రతకు, ప్రగతికి దవారమై ఒంటికాలిపై కుంటుచున్నది.ఇట్టి అక్కరకు రాని ప్రస్తుత వ్యవస్థను కొనసాగించు కొనడం వివేకవంతమైన చర్యకాదు.ప్రస్తుత పరోక్ష ప్రజాస్వామ్య రాజనీతికి ప్రత్యామ్నా యంగా పౌరుడు'ప్రభుత్వపాలన'లో ప్రత్యక్ష భాగస్వామ్యమైన 'ప్రత్యక్ష ప్రజాస్వామ్యమే'_అనివార్యమై యున్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=691**